హుస్నాబాద్‌టౌన్ : హుస్నాబాద్ మున్సిపల్‌కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న కార్మికులు

అక్కన్నపేట : మైసమ్మవాగు తండాలో మేడే లో పాల్గొన్న గిరిజనులు, కార్మికులు

సిద్దిపేట : ఎర్రజెండాను ఎగురవేస్తున్న సీపీఎం కార్యదర్శి మల్లారెడ్డి

తొగుట మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు, కార్మికులు

ఘనంగా మేడే

గజ్వేల్ : అహ్మదీపూర్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

సిద్దిపేట: పట్టణంలో భవననిర్మాణ కార్మికుల ర్యాలీ

కోహెడలో జెండా ఆవిష్కరణలో సీపీఐ కార్యకర్తలు

మిరుదొడ్డి లో మేడే వేడుకల్లో నేతలు

గజ్వేల్ జిల్లా దవాఖానలో జెండావిష్కరణలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాశికంటి నర్సింహులు

గజ్వేల్ మండలం పడిచెడ్‌లో ఉపాధి హామీ కూలీలతో మేడే సంబురాల్లో పాల్గొన్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

జిల్లా వ్యాప్తంగా మేడేను గురువారం కార్మికులు ఘనం గా జరుపుకొన్నారు. గజ్వేల్ పట్టణంలో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మికుల ర్యాలీకి ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకుల సంఘీభావం ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. చేర్యాల పట్టణం బీఆర్‌టీయూ కార్మిక సంఘంతో పాటు సీపీఎం, సీపీఐ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్దిపేటలోని కార్మిక కర్షక భవన్ వద్ద అరుణ పతకాన్ని ఆముదాల మల్లారెడ్డి ఆవిష్కరించారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 1

మదూరులో మేడే వేడుకలు

ధూళిమిట్ట : జాలపల్లిలో మేడే వేడుకలు

చేర్యాలలో హమాలీ సంఘం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి

కొమురవెల్లిలో మే డే వేడుకలు నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

బెజ్జంకిలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్

మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్‌కు సన్మానం

చేర్యాలలో మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్‌ను సన్మానిస్తున్న నాయకులు

చేర్యాల, మే 1 : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ చేర్యాల మండలంలోని గుర్జకుంట సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా గురువారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యూత్, బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ సోషల్ మీడియా ముఖ్య నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను పర్వతాలుయాదవ్, నేతలు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్, విద్యార్థి నాయకులు ఏర్పుల మహేశ్, ఆకుల రాజేశ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, తాండ్ర సాగర్, బంగారిగళ్ల కిరణ్‌కుమార్, ఎర్రోళ్ల యాదగిరి, రాజబాబు, నరేశ్‌గౌడ్, నరసింహారెడ్డి, రవి కుమార్, ప్రవీణ్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

చేర్యాల, మే 1 : మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన దేవనబోయిన అశోక్ గురువారం మృతి చెందగా, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు బండమీది కరుణాకర్, ప్రజ్ఞాపురం నర్సింహు లు, నాగపురి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రైవేట్ యూనివర్సిటీల గుర్తింపు రద్దు చేయాలి

గజ్వేల్, మే 1: రాష్ట్రంలో భారత వ్యవసాయ శాఖ పరిశోధన సంస్థ(ఐకార్) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఉందనే పేరుతో వ్యవసాయ యూనివర్సిటీల్లో అగ్రికల్చర్ కోర్సులు ఉన్నాయని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తుంది. అడ్మిషన్లు ఇస్తున్న కావేరి, ఇతర ప్రైవేట్ యూనివర్సిటీల గుర్తింపు రద్దుచేయాలని కోరుతూ యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి అన్నారు. గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయా ప్రైవేట్ యూనివర్సిటీలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేసి యూనివర్సిటీపై విచారణ జరిపించాలని కోరారు.

మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

మద్దూరు(ధూళిమిట్ట), మే 1 : ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ఫెయిల్‌కావడంతో మనస్తాపానికిగురైన ఓ విద్యార్థి ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో చోటు చేసుకుంది. మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం.. బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన నజీర్ కుమారుడు ఇర్ఫాన్ ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షా ఫలితాల్లో మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. దీంతో మనస్తాపానికి గురై ఏప్రిల్ 29న ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన ఇర్ఫాన్‌ను సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. మృతుడి తండ్రి నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష

మద్దూరు(ధూళిమిట్ట), మే 1 : ఉమ్మడి మద్దూరు మండలం వ్యాప్తంగా కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్యా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలని, వేసవిలో కూలీలరేటు గిట్టుబాటు అయ్యే విధంగా కొలతలు ఇవ్వాలన్నారు. పనిప్రదేశంలో కల్పించిన సౌకర్యాలపై అధికారులను డీఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఈసీ పరశురాములు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వాలీబాల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

అక్కన్నపేట, మే 1 : మండలంలోని గౌరవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా క్రీడాధికార సంస్థ సౌజన్యంతో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయుడు జంగపల్లి వెంకట నర్సయ్య తెలిపారు. నెల రోజుల పాటు క్రీడాకారులకు ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 9441 925 763, 8522821102 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణలను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

వీరాపూర్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

బెజ్జంకి, మే 1: ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వీరాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామంలో 33 మంది లబ్ధిదారులను మొదటి విడతగా తీసుకోగా వీరిలో 22 మంది మాత్రమే ఇంటి నిర్మాణాలు ప్రారంభించారని, మిగతా వారు త్వరలో ప్రారంభించాలని కోరారు. ఇంటి నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. రెండో విడతలోని 44 ఇంటి నిర్మాణాలను సైతం వెంటనే ప్రారంభించుకోవాలన్నారు. ఆమె వెంట పీడీ దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో మంజుల, ఆర్ఐ సంతోష్, ఏపీఎం నర్సయ్య, పీఆర్ ఏఈ సమ్మయ్య ఉన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

మేడే వేడుకల్లో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘం నేతలు

సిద్దిపేట టౌన్/సిద్దిపేట, మే 1 : సీఎం రేవంత్‌రెడ్డి కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబాల శ్రీశైలం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రం సిద్దిపేటలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్మికులు ముస్తాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొండ మల్లయ్య గార్డెన్‌లో ఏర్పాటు చేసి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం మాట్లాడారు. కార్మికుల అంటే చిన్న చూపు వద్దని భవిష్యత్‌లో కార్మిక శక్తిని పాలకులకు తెలిసేలా చేస్తామని భవన నిర్మాణ రంగాల కార్మిక సఘం జిల్లా అధ్యక్షుడు దుబాల శ్రీశైలం స్పష్టం చేశారు.ప్రభుత్వాలు కార్మికుల ఇచ్చిన హామీలు నిలబెట్టుకోడంలో విఫలమవుతున్నాయన్నారు. సినీ హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ మనిషి మనిషిగా చూసేంది కార్మికులు మాత్రమే అని అన్నారు. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి అద్భుతంమైన నిర్మాణాలను చేపడుతారన్నారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మీనారాయణ,సత్తయ్య, కనకయ్య, రంగయ్య, తోట్ల నర్సింహులు, కిషన్, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client Mr. Bathula Rajashekher Reddy, S/o. Late Bathula Bal Reddy, Aged about 34 years, Occupation: Advocate, R/o. H.No. 10-68/5/3, Pragnapur (Vill), Gajwel (Mandal), Siddipet (Dist.), T.S., entered into an Agreement of Sale for the purchase of property in Sy.No. 328/ఇ/53/2/1, two Plots admeasuring 302.5 Sq.Yds. & 181.50 Sq.Yds., situated at Mutrajpally (Vill), Gajwel (Man), Siddipet (Dist.), T.S. and belongs to Mr. Pallachu Narsimlu, S/o. Shivaiah, R/o. H.No. 8-21, Nagireddypally (Vill), Mulugu (Vill), Siddipet (Dist.), having Registered sale deed vide Document No.s 1540 of 2024 & 1541 of 2024 at SRO Gajwel. My client also paid token amount as advance and post payment of sale consideration.

Person or Persons having any claim, right title or interest on the said property may contact the undersigned with relevant documents of title within (7) days, here of failing which my client will complete transaction of purchase and objections if any raised thereafter shall not be valid and deemed to have been waived.

Sd/- M.GOPAL RAO, Advocate
Flat No. 210,
Kapil Apartment, Macha Bollarum,
Alwal, Secunderabad, TS-500 010,
Cont: 9966342223.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

మిషన్ భగీరథ ఎస్ఈ వెంకట్‌రెడ్డి

పిట్టలగూడెం వాసులతో మాట్లాడుతున్న ఎస్ఈ వెంకట్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే1: వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ ఎస్ఈ పుట్ట వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం 'పిట్టలగూడెంలో తాగునీటికి తండ్లాట' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఎస్ఈ వెంకట్‌రెడ్డి స్పందించి, పిట్టలగూడెంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులైన్ దెబ్బతినడంతో తాగునీటి సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందన్నారు. పైపులైన్ మరమ్మతులు పూర్తి చేసి పిట్టలగూడానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు. పైపులైన్ మరమ్మతుల కోసం గ్రామ పంచాయతీలలో పని చేసి మల్టీపర్పస్ వర్కర్లకు గతంలో ట్రైనింగ్ ఇచ్చామని, దీంతో పైపులైన్‌లో ఏవైనా సమస్యలు ఏర్పడితే వారు పరిష్కరిస్తున్నారని తెలిపారు. వేసవిలో నీటి సమస్యను అధిగమించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మిషన్ భగీరథ ఏఈ ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

ఏఎస్సై విజయ్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న సీఐ శ్రీను

మద్దూరు(ధూళిమిట్ట), మే 1 : విధి నిర్వాహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. గురువారం మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై నర్ర విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది మిగతా ఉద్యోగాల కంటే భిన్నమైనదని, ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండేవాళ్లు పోలీసులు మాత్రమేనన్నారు. పోలీసులు నిబద్ధతతో తమ విధులు నిర్వహించాలని సూచించారు. కొత్తగా పోలీస్ ఉద్యోగంలో చేరినవాళ్లు తమ సీనియర్ల ద్వారా పనిని నేర్చుకోవాలన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన విజయ్‌కుమార్ దంపతులను పోలీస్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. మద్దూరు, చేర్యాల ఎస్సైలు షేక్ మహబూబ్, నీరేశ్, ఏఎస్సై సదాశివరావు, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

మందులను అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట, మే 1 : సిద్దిపేట నీలకంఠ దేవాలయ ఫంక్షన్‌హాల్‌లో నీలకంఠ సమాజం, పద్మశాలీ సమాజం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, సిద్దిపేట ఐఎమ్ఏ వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఉచితంగా సుమారు 12 రకాల వైద్య పరీక్ష లు నిర్వహించారు. సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు విచ్చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీలకంఠ సమాజం జాతీయ అధ్యక్షుడు బండారి ఆనంద్ ప్రసాద్, సిద్దిపేట నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్, సిద్దిపేట ఐఎమ్ఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్, డాక్టర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్లకు మతిభ్రమించింది..

బీఆర్ఎస్ సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు

సమావేశంలో మాట్లాడుతూన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

సిద్దిపేట,మే 1 : సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని సిద్దిపేట బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. గురువారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల అధికారులు ఇక్కడ అభివృద్ధి చూసి ప్రశంసించారని గుర్తు చేశారు. మున్సిపల్‌లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదమన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారులు తప్పులు చేస్తే ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలను ఎప్పుడు గౌరవిస్తుందన్నారు. కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, మోయిజ్, నాగరాజు రెడ్డి సాయి కుమార్, తాడూరి సాయి ఈశ్వర్, బ్రహ్మం, వినోద్ గౌడ్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్, నాయకులు

చిన్నకోడూర్, మే 1 : చిన్నకోడూరు మండలం సికింద్రాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దరిపల్లి రాజయ్యను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. ఇటీవల రాజయ్య తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, బీఆర్ఎస్ నాయకుడు కొండం రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెండ్లి వేడుకలు.. భగవద్గీత బహుమతులు

భగవద్గీతను అందిస్తున్న నూతన వధూవరులు

సిద్దిపేట, మే 1 : పెండ్లికి వెళ్తే ఆహ్వానాలు ఉంటాయి.. విందు భోజనాలు ఉంటాయి. నమస్కారాలతో వీడ్కోలు ఉంటాయి. కానీ ఇక్కడ పెండ్లికి వచ్చిన బంధుమిత్రులను స్వాగతించి, విందు భోజనాలను అందించి ఆశీస్సులు అందుకొని రిటర్న్ గిఫ్ట్‌గా పెండ్లికి వచ్చిన వారికి నూతనవధూవరులు, వారి తల్లిదండ్రులు భగవద్గీత పుస్తకాలను బహూకరించి తమ ఆధ్యాత్మికను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. సిద్దిపేట రెడ్డిఫంక్షన్‌హాల్‌లో గురువారం వల్లబోజు లత- బుచ్చిబాబు కూతురు చందన వివాహం హర్షవర్ధన్‌తో జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన సుమారు 500 మంది బంధుమిత్రులకు భగవద్గీత పుస్తకాలను బహూకరించారు. హరే కృష్ణ ఇస్కాన్ సెంటర్ సారథులు రంగ తీర్థ దాస్ ప్రభు, చిప్ప మశ్చేందర్, లక్ష్మణరావు, నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.